RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 338 | శుక్రవారం 20 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# రైతును రాజును చేయడమే లక్ష్యం



- పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్
- అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ
- తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2 లో..

ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని చెప్పారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామన్నారు.



## ఖతార్ గ్యాస్ క్షేత్రంపై ఇరాన్ దాడి.. భారత్ కష్టాలు మరింత పెరుగుతాయా?

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికే భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ముఖ్యంగా గ్యాస్ సరఫరా కొరత భయాందోళనలు కలిగిస్తోంది. ఇలాంటి తరుణంలో ఖతార్‌లోని కీలక గ్యాస్ కేంద్రం రాస్ లఫాన్‌పై ఇరాన్ క్షిపణి దాడి ప్రపంచ ఇంధన రంగాన్ని కలవరపెడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్పీజీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) ఎగుమతి కేంద్రమైన ఈ ప్రాంతం దెబ్బతినడం వల్ల, ఇప్పటికే ఎల్పీజీ కొరతను ఎదుర్కొంటున్న భారత్‌పై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం

వార్త 2లో

### అయోధ్య రామ యంత్ర ప్రతిష్ఠలో

## పాల్గొన్న రాష్ట్రపతి..

**బాలరామునికి పూజలు**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయాన్ని గురువారం నాడు దర్శించారు. బాలరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంపుల్ కాంప్లెక్స్‌లో 'రామ యంత్ర' ప్రతిష్ఠలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా రాష్ట్రపతి వెంట ఉన్నారు. ఆలయ నిర్మాణంలో పనిచేసిన సుమారు ఆరువేల మంది కార్మికులను, అంగడి వ్యాపారులను, కళాకారులను ఈ కార్యక్రమానికి రామజన్మభూమి ఆలయ ట్రస్టు ఆహ్వానించింది.

వార్త 2లో

### ఢిల్లీ లిక్కర్ కేసులో

## మరో కీలక పరిణామం

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో ఈరోజు (గురువారం) విచారణ జరిగింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు చేసిన కొన్ని వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ ఈడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ కేసును జస్టిస్ జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం విచారించింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ట్రయల్ కోర్టు తన అధికార పరిధిని మించి కొన్ని వ్యాఖ్యలు చేసిందని, వాటిని తొలగించాలని ఈడీ తరఫు న్యాయవాది వాదించారు.

వార్త 2లో





## కవితకు న్యూఢిల్లీ హైకోర్టులో ఊరట

వార్త 2లో

### పరాభవం మన దేశానికి కాదు..

## దేశద్రోహులకు మాత్రమే: కిషన్‌రెడ్డి

జీవితం షడ్రుచుల సమ్మేళనమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఐక్యతతోనే సవాళ్లను జయించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో 'పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు పంచాంగం వినిపించారు. రాష్ట్ర ప్రజలకు, తెలుగు వారందరికీ కిషన్‌రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. పరాభవ నామ సంవత్సరంలో 'పరాభవం' అనే పదం మన దేశానికి కానీ, మన ప్రజలకు కానీ వర్తించదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ పరాభవం కేవలం మన దేశ ఎదుగుదలను ఓర్వలేని శత్రువులకు, దేశద్రోహులకు మాత్రమేననే విషయం మనం గుర్తించాలని అన్నారు.



2

### నేడు కాంగ్రెస్ అధికారంలో ఉంది..

## రేపు జాగృతి అధికారంలోకి రావచ్చు: కవిత

2

ఈ పరాభవ నామ సంవత్సర ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. గురువారం హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కవితతోపాటు జాగృతి నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అయోధ్య రామ యంత్ర ప్రతిష్ఠలో పాల్గొన్న రాష్ట్రపతి..

**అయోధ్య: అన్వేషనేత్రం ప్రతినిధి**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయాన్ని గురువారం నాడు దర్శించారు. బాలరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంపుల్ కాంప్లెక్స్‌లో 'రామ యంత్ర' ప్రతిష్ఠలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా రాష్ట్రపతి వెంట ఉన్నారు.ఆలయ నిర్మాణంలో పనిచేసిన సుమారు ఆరువేల మంది కార్మికులను, అంగడి వ్యాపారులను, కళాకారులను ఈ కార్యక్రమానికి రామజన్మభూమి ఆలయ ట్రస్టు ఆహ్వానించింది. శ్రీరామ యంత్రాన్ని రాష్ట్రపతి ప్రతిష్ఠించి, హారతి ఇచ్చారు. అనంతరం టెంపుల్ కాంప్లెక్స్‌లోని ఏడు ఆలయాలను ఆమె దర్శించారు. ఈరోజుతో రామ్‌లల్లా నిర్మాణం పూర్తి కావడం విశేషమని, యావద్దేశ ప్రజలే కాకుండా విదేశీయులు సైతం ఇక నుంచి పూర్తి ఆలయాన్ని దర్శించుకోవచ్చని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి మహరాజ్ తెలిపారు.అయోధ్యలోని రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ 2023 జనవరి 22న జరిగింది. ఆ తర్వాతి సంవత్సరం 2024 మే 1న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా రామాలయాన్ని సందర్శించారు. మరోసారి ఉగాది పర్వదినం సందర్భంగా అయోధ్య రాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు రామ యంత్ర ప్రతిష్ఠాపనలో పాల్గొనడం విశేషం.

# రైతును రాజును చేయడమే లక్ష్యం

### పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్

### అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ

### తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**



ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామన్నారు. దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రక టించడం మనకు గర్వకారణమని తెలిపారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే అని.. అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని సీఎం వెల్లడించారు. రూ.18 వేల కోట్లు రైతుభరోసా కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఈ నెల 22న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నామని చెప్పారు. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతుల తో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్న ట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం

**ఢిల్లీ,అన్వేషనేత్రం ప్రతినిధి**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో ఈరోజు (గురువారం) విచారణ జరిగింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు చేసిన కొన్ని వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ ఈడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ కేసును జస్టిస్ జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం విచారించింది.ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. ట్రయల్ కోర్టు తన అధికార పరిధిని మించి కొన్ని వ్యాఖ్యలు చేసిందని, వాటిని తొలగించాలని ఈడీ తరఫు న్యాయవాది వాదించారు. ఇదిలా ఉండగా, ప్రతివాదులు తమ సమాధానం (రిప్లై) దాఖలు చేయడానికి మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఈడీ తరఫు న్యాయవాది మాత్రం రిప్లై అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జస్టిస్ స్వర్ణకాంత శర్మ ట్రయల్ కోర్టు తన అధికార పరిధిని మించిందా లేదా అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే ట్రయల్ కోర్టు తీర్పు సుమారు 600 పేజీలుగా ఉందని ప్రతివాదులు కోర్టుకు తెలిపారు. ప్రతివాదుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, రిప్లై దాఖలు చేసేందుకు సమయం ఇచ్చింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేసింది.

# పరాభవం మన దేశానికి కాదు.. దేశద్రోహులకు మాత్రమే: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,**

జీవితం షడ్రుచుల సమ్మేళనమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఐక్యతతోనే సవాళ్లను జయించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో 'పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు పంచాంగం వినిపించారు. రాష్ట్ర ప్రజలకు, తెలుగు వారందరికీ కిషన్‌రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు.పరాభవ నామ సంవత్సరంలో 'పరాభవం' అనే పదం మన దేశానికి కానీ, మన ప్రజలకు కానీ వర్తించదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ పరాభవం కేవలం మన దేశ ఎదుగుదలను ఓర్వలేని శత్రువులకు, దేశద్రోహులకు మాత్రమేననే విషయం మనం గుర్తించాలని అన్నారు. భారతదేశం పుణ్యభూమి, పవిత్రమైన దేశమని చెప్పుకొచ్చారు. ఈ నూతన సంవత్సరం మనందరికీ శుభ ఫలితాలనే అందించబోతోందని అన్నారు. పండితులు వివరించిన పంచాంగం ప్రకారం.. ఈ ఏడాది దేశానికి ఎంతో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పుష్కలంగా పండుతాయని వివరించారు. ప్రజలందరూ ఎలాంటి సమస్యలు లేకుండా సుఖసంతోషాలతో జీవించబోతున్నారన్నారు. ఒకవేళ ఏవైనా సవాళ్లు ఎదురైనా, వాటిని సమర్థవంతంగా అధిగమించే శక్తి మనకు ఉందని తెలిపారు.

### పలు దేశాలు శాంతిభద్రతల సమస్యలతో సతమతం..

ప్రపంచంలోని అనేక దేశాలు నేడు యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, శాంతిభద్రతల సమస్యలతో సతమతమవుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. కానీ, భారతదేశం మాత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీ శక్తిమంతమైన నాయకత్వంలో అభివృద్ధి పథంలో నిరంతరం దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు. దేశ ప్రజలు ఐక్యంగా నిలబడి, ఏ సమస్యనైనా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసంతో ఉన్నారని.. ఇది మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితానికి ప్రతీక అన్నారు.

### అవన్నీ కలగలిసి ఉండటమే జీవితం..

సుఖదు:ఖాలు, కష్టనష్టాలు అన్నీ కలగలిసి ఉండటమే జీవితమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. వాటన్నింటినీ ఐక్యతతో, సహనంతో ఎదుర్కోవడమే ఉగాది మనకు ఇచ్చే గొప్ప సందేశమని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో భారతదేశానికి మరింత అభివృద్ధి, శాంతి, సుభిక్షం కలగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆ విషయంలో హీరో సూర్య నుంచి స్ఫూర్తి పొందాను:

### మరో సేవా కార్యక్రమం చేపడతానన్న చిరంజీవి



**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

తెలుగు సంవత్సరాది ఉగాది పండుగవేళ మెగాస్టార్ చిరంజీవి కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో పేద పిల్లలకు ఉచిత విద్య అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఇప్పటికే బ్లడ్ బ్యాంకు, ఐ బ్యాంకు వంటి సేవా కార్యక్రమాలలో చిరంజీవి ముందున్నారు. ఈరోజు పండుగ సందర్భంగా మున్ముందు పేద పిల్లలకు ఉచిత విద్యకు సహకారం అందిస్తానని వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను అందించడమే తన లక్ష్యమని ఆయన వెల్లడించారు. కుటుంబంలో ఒక వ్యక్తి విద్యావంతుడు అయితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని అన్నారు. తమిళ నటుడు సూర్య ఇప్పటికే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పెట్టారని గుర్తు చేశారు.తాను ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పెట్టడానికి చిరంజీవి స్ఫూర్తి అని సూర్య పలుమార్లు చెప్పాడని తెలిపారు. సూర్య చేస్తున్న విద్యా సేవా కార్యక్రమాలు తనను ఆకర్షించాయని అన్నారు. సేవా కార్యక్రమాలకు సూర్యకు తాను స్ఫూర్తి అయితే, విద్యలో సేవా కార్యక్రమాలకు ఆయన తనకు స్ఫూర్తి అని చిరంజీవి పేర్కొన్నారు. విద్యా సేవా కార్యక్రమాలకు సంబంధించి సూర్య నుంచి నమూనాను తీసుకుని, రెండు తెలుగు రాష్ట్రాలలో భవిష్యత్తులో ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# ఖతార్ గ్యాస్ క్షేత్రంపై ఇరాన్ దాడి.. భారత్ కష్టాలు మరింత పెరుగుతాయా?

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికే భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ముఖ్యంగా గ్యాస్ సరఫరా కొరత భయాందోళనలు కలిగిస్తోంది. ఇలాంటి తరుణంలో ఖతార్‌లోని కీలక గ్యాస్ కేంద్రం రాస్ లఫాన్‌పై ఇరాన్ క్షిపణి దాడి ప్రపంచ ఇంధన రంగాన్ని కలవరపెడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్పీజీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) ఎగుమతి కేంద్రమైన ఈ ప్రాంతం దెబ్బతినడం వల్ల, ఇప్పటికే ఎల్పీజీ కొరతను ఎదుర్కొంటున్న భారత్‌పై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం కనిపిస్తోంది.భారత్ ఎల్పీజీ దిగుమతుల్లో 40 నుంచి 47 శాతం వరకు ఖతార్ నుంచే జరుగుతున్నాయి. రాస్ లఫాన్ కేంద్రం ఈ దిగుమతులకు ప్రధాన కేంద్రంగా ఉంది. భారత్–ఖతార్ మధ్య 2024లో 78 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం 2028 నుంచి 20 ఏళ్ల పాటు ఏడాదికి 7.5 మిలియన్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు ఖతార్ సరఫరా చేయాల్సి ఉంటుంది. తాజాగా ఇరాన్ దాడిలో రాస్ లఫాన్ తీవ్రంగా దెబ్బతిన్నట్టు వార్తలు రావడం భారత ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. ఖతార్ నుంచి దిగుమతయ్యే ఎల్పీజీని భారత్‌లో గృహావసరాలు, విద్యుత్తు ఉత్పత్తి, ఎరువుల ఉత్పత్తి, పరిశ్రమల వినియోగం కోసం ఎక్కువగా వాడుతుంటారు. అమెరికా, ఆఫ్రికా దేశాలతో పోల్చుకుంటే ఖతార్ నుంచి వచ్చే ఎల్పీజీ చాలా చవకగా భారత్‌కు చేరుకుంటుంది. ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసేయడంతో ఇంధన కష్టాలు మొదలయ్యాయి.రాస్ లఫాన్‌పై జరిగిన తాజా దాడి.. దేశంలో ఎల్పీజీ కొరత, ధరల పెరుగుదల, పరిశ్రమలపై ప్రభావం వంటి పలు సమస్యలను మరింత తీవ్రమయ్యేలా చేస్తుందనడంలో సందేహం లేదు ఎల్పీజీ సబ్సిడీ భారం ప్రభుత్వంపై మరింతగా పెరిగే అవకాశముంది. ఈ పరిణామాలు వచ్చే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది. సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కవితకు న్యూఢిల్లీ హైకోర్టులో ఊరట

**న్యూఢిల్లీ,**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు న్యూఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. కవిత కొత్తగా స్థాపించనున్న తెలంగాణ ప్రజా జాగృతి పార్టీపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ)ను న్యూఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. కవిత కొత్త పార్టీ పేరుపై ఢిల్లీ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. సాంకేతిక సమస్యలను సరిదిద్ది మళ్లీ ఈసీఐకి దరఖాస్తు పంపినట్లు కవిత తరఫు న్యాయవాది ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో కవిత కొత్త పార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని ఈసీఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.జనవరి 23వ తేదీన తన కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఈసీఐకి కల్వకుంట్ల కవిత దరఖాస్తు చేసుకున్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 29ఎ కింద పార్టీ నమోదు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు తన పార్టీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలంటూ ఢిల్లీ హైకోర్టులో ఆమె పిటిషన్ దాఖలు చేశారు. కవిత దరఖాస్తులో పలు లోపాలు ఉన్నాయని కేంద్ర ఎన్నికల సంఘం ఈ సందర్భంగా వెల్లడించింది.వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో రాజకీయంగా బలోపేతం కావాలని కవిత కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకు తగినట్లుగా వ్యూహాత్మకంగా



ఆమె అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ఈ ఏడాది జనవరి 23వ తేదీన తెలంగాణ ప్రజా జాగృతి పేరిట కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి ఆమె దరఖాస్తు చేసు కున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన ఎన్నికల సంఘం.. అందులో పలు సాంకేతిక లోపాలు ఉన్నాయని అభ్యంతరం తెలిపింది. దాంతో న్యూఢిల్లీ హైకోర్టును కవిత ఆశ్రయించారు. ఫిబ్రవరి 27వ తేదీన విచారణ సందర్భంగా కవిత దరఖాస్తులో పలు లోపాలు ఉన్నాయని ఆమెకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు ఈసీఐ తరుపు న్యాయవాది ఢిల్లీ కోర్టుకు తెలిపారు. కానీ ఆ రోజు కవిత తరఫు న్యాయవాది కోర్టుకు హాజరుకాలేదు. దీంతో ఈ కేసు మార్చి 19వ తేదీకి వాయిదా పడింది. దాంతో ఈ పిటిషన్ గురువారం మరోసారి విచారించారు.

# నేడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. రేపు జాగృతి అధికారంలోకి రావచ్చు: కవిత

**హైదరాబాద్,**

ఈ పరాభవ నామ సంవత్సర ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. గురువారం హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కవితతోపాటు జాగృతి నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మన క్యారెక్టర్ సరిచేసుకుంటూ తెలంగాణ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లాలని జాగృతి నేతలకు పిలుపునిచ్చారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.. రేపు జాగృతి అధికారంలోకి రావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఉగాది రోజు.. ప్రజా బడ్జెట్‌ను తెలంగాణ జాగృతి ప్రవేశ పెడుతుందన్నారు.శుక్రవారం రూ.3.23 లక్షల కోట్ల బడ్జెట్ తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెడుతోందని తెలుస్తుందన్నారు. ఈ బడ్జెట్‌లో విద్య, వైద్యానికి అధికంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి ఆమె సూచించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం లోపు ఫించన్లు పెంచాలని రేవంత్ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల నిర్మించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.తెలంగాణ రావడానికి కారణమైన ఉద్యమకారులకు రూ.5 వేల కోట్లు, కౌలు రైతుల కోసం రూ.35 వేల కోట్లు, బీసీల కోసం రూ. 20 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన బడ్జెట్‌ను పక్కదారి పట్టిస్తున్నారంటూ ప్రభుత్వ పెద్దలపై మండిపడ్డారు. పరాభవ అంటే.. ప అంటే పలుకుబడి, రా అంటే రాబడి, భ అంటే భవిష్యత్తు, వ అంటే వర్ధిల్లాలి తెలంగాణ ప్రజలని కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. కాలానికి అనుగుణంగా నడిచిన వారే బాగుంటారని కవిత పేర్కొన్నారు.

# చంద్రబాబు రాజనీతిజ్ఞుడు.. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసింది: కోటంరెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ భృతి, పారిశ్రామిక ప్రగతిపై నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు.గత 20 నెలల్లోనే 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు కోటంరెడ్డి వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటివరకు సుమారు రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చామని, దీని ద్వారా లక్షలాది మందికి ప్రైవేటు రంగంలో ఉపాధి లభించనుందని ధీమా వ్యక్తం చేశారు.కంప్యూటర్లు కూడు పెడతాయా? అని నాడు కొందరు విమర్శించారని... కానీ, నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారంటే అది చంద్రబాబు ముందుచూపే అని ప్రశంసించారు. గత ప్రభుత్వం అన్యాయంగా ఆయనను జైల్లో పెట్టినప్పుడు ఐటీ ఉద్యోగులంతా స్వచ్ఛందంగా మద్దతు తెలపడం ఆయన సంపాదించుకున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.సాధారణ రాజకీయ నేత ఓట్ల కోసం ఆలోచిస్తే, నిజమైన రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల గురించి ఆలోచిస్తాడని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు అదే కోవకు చెందుతారని, ప్రస్తుతం ఆయన క్వాంటమ్ వ్యాలీ వంటి అత్యాధునిక ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్నారని చెప్పారు. ఇదే పరిస్థితి మరో 15 ఏళ్లు కొనసాగితే, ఆంధ్రప్రదేశ్ చిత్రపటం అద్భుతంగా మారిపోతుందని, ప్రపంచ స్థాయికి రాష్ట్రం చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు.జగన్ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా దివాలా తీసిందని, రాష్ట్రం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో నష్టపోయిందని కోటంరెడ్డి విమర్శించారు. ఇప్పుడు ఆ నష్టాన్ని పూడ్చుతూ చంద్రబాబు ఈ వయసులో కూడా ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.






రాష్ట్ర ప్రజలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు పరాభనామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

# ఆత్మ పరిశీలనతో అడుగు వేయాలి

## పరాభవంలో అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ,**

):తెలుగువారి నూతన సంవత్సరం పరాభవనామ సంవత్సరం. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం పరాభవం అంటే గర్వం.. అహంకారం.. స్వార్థం అని అర్థం. పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. పరాభవం అంటే ఏమిటి.. కొత్త సంవత్సరం విశేషాలు.. రహస్యాలు ఏమిటి.. తెలుగు పంచాంగం ప్రకారం.. కొత్త సంవత్సరం.. పరాభవ నామ సంవత్సరం మార్చి 19న ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరం గురించి .. ఆధ్యాత్మికంగా పరిశీలించినట్లైతే.. ఇలాంటి వ్యతిరేక లక్షణాలను లక్షణాలను జయించి వినయం వైపు నడిపించే కాలాన్ని సూచిస్తుంది. ప్రతి వ్యక్తి తన లోపాలను గుర్తించి..వాటిని అధిగమించడానికి ప్రయత్నించే సంవత్సరమని పండితులు వివరిస్తున్నారు. పరాభవం అంటే ఏమిటి.. పురాణాల ప్రకారం తెలుగు కాలచక్రంలో 60 సంవత్సరాలు ఉంటాయి. ఈ చక్రంలో పరాభవ అనేది 40వ సంవత్సరం. సంస్కృతంలో ..పరాభవ.. అంటే ఓటమి.. అపజయం .. అవమానం అనే అర్థాలు ఉన్నాయి. కాని జ్యోతిష్యనిపుణులు , ఆధ్యాత్మిక పండితుల విశ్లేషణ ప్రకారం .. పరాభవ నామ సంవత్సరానికి లోతైన తాత్పర్యం ఉందని చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరులో ప్రతికూలత ఉన్నా కాని.. మనిషి జీవితంలో మార్పు, ఆత్మపరిశీలన, ఆత్మవికాసాన్ని సూచించేందుకు ఒక సంకేతమని చెబుతున్నారు. అహంకారంపై విజయం : కొత్త సవంత్సరం.. పరాభవ నామ సంవత్సరం పేరు ఆధారంగా స్వార్థం.. అహంకారం.. గర్వం.. మొదలగు చెడు లక్షణాలను వదలి.. మంచిగా.. అందరి మన్నలు పొందేలా ఈ తెలుగు సంవత్సరం ( పరాభవ) సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.ప్రతి వ్యక్తి తనలోని లోపాలను గుర్తించి.. వాటిని అధికమించేందుకు ఈ ఏడాది ప్రయత్నించే దశ అని పండితులు చెబుతున్నారు. తెలుగు సంవత్సరం పరాభవ నామ సంవత్సరం.. ప్రతి మనిషి తన గత అనుభవాలు... తప్పులు... విజయాల గురించి ఆలోచించి... వాటి నుంచి పాఠాలు నేర్చుకునే సమయంగా భావిస్తారు. ఇది వ్యక్తిత్వ వికాసానికి దారితీసే ఒక ఆత్మపరిశీలనా దశను సూచిస్తుంది. ప్రతి వ్యక్తికి కూడా కొంతమంది శత్రువులు ఉంటారు. పలు ఆధ్యాత్మిక గ్రంథాల్లో చెప్పిన విధంగా అరిషడ్వర్గాలు.. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు.. మనిషి ఎదుగుదలను అడ్డుకోవడం.. శత్రువులను పెంచే అంతర్గత శత్రువులు ఉంటారు. పరాభవ నామ సంవత్సరంలో ఇలాంటి ఎనిమీస్?పై విజయం సాధించి.. ధర్మబద్ధంగా జీవితం గడిపేందుకు ఒక సూచన అని పండితులు చెబుతున్నారు. తెలుగు పంచాంగ చక్రం ప్రతి 60 సంవత్సరాలకు ఒకసారి పునరావృతమవుతుంది. తెలుగు కాలచక్రంలోని 60 సంవత్సరాలను పండితులు మూడు భాగాలుగా విభజిస్తారు. ఈ 60 సంవత్సరాలను బ్రహ్మ, విష్ణు, శివ విభాగాలుగా చెప్పబడతాయి. ఈ విభాగాలలో పరాభవ సంవత్సరం విష్ణువుకు కేటాయించిన రెండవ విభాగంలో చివరి సంవత్సరమని పండితులు చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరు వినడానికి ప్రతికూలంగా అనిపించినప్పటికీ.. పరాభవ అనే పదాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. ఓటమి కాదు.. అది మన లోపాలను గుర్తించి.. అలాంటి వాటిని జయించే మార్గాన్ని సూచిస్తుందని అంటున్నారు జ్యోతిష్య పండితులు . ప్రతి మనిషిలో కూడా ఎంతో కొంత అహంకారం ఉంటుంది. దానిని తగ్గించి...ఆత్మపరిశీలన చేసుకొని.... సత్యంగా..ధర్మంగా ఉండి ముందుకు సాగాలని సూచించే ఒక ఆధ్యాత్మిక సందేశాన్ని ఈ సంవత్సరం ప్రతిబింబిస్తుందని పండితులు చెబుతున్నారు.

తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి హృదయపూర్వక శుభాకాంక్షలు..






గోళ్ళ రమేష్
టియుడబ్ల్యుజె
రాష్ట్ర నాయకులు
చైర్మన్ &
మేనేజింగ్ డైరెక్టర్
అన్వేషనేత్రం
దినపత్రిక

# జిల్లా బిజెపి కార్యాలయాల్లో ఉగాది వేడుకలు

## పార్టీ శ్రేణులకు అధ్యక్షుడు మాధవ్ సూచన

**అమరావతి,**

ఉగాది పర్వదినం సందర్భంగా పార్టీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ దిశానిర్దేశర చేశారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా నేతలు, కార్యకర్తలతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యాలయంలో పురోహితులను పిలిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పంచాంగ శ్రవణం తప్పనిసరిగా జరగాలని ఆయన ఆదేశించారు. ప్రతి జిల్లాలోని ముఖ్యమైన గ్రామ దేవతలను పార్టీ నాయకులు సందర్శించాలని మాధవ్ సూచించారు. గ్రామ దేవతలకు పార్టీ తరఫున సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి స్థానిక ప్రజలతో కలిసి ఈ వేడుకలు జరపాలని ఆదేశించారు. కొత్త అమావాస్య, ఉగాది సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు.. ప్రజలతో మమేకమై చేయాలని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

# కలెక్టరేట్ ఎదుట ఆశాల ధర్నా

## అరెస్ట్ చేసి తరలించిన పోలీసులు

**నాగర్‌కర్నూల్**

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారించాలని కోరుతూ నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ముందు ఆశ కార్యకర్తలు ధర్నాకు దిగారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అయితే ధర్నా చేస్తున్న ఆశలను పోలీసులు అరెస్టు చేశారు. వారిని బలవంతంగా పోలీస్ వ్యాన్‌లో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్త వాతారణం నెలకొంది. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ తమకు అనేక హామీలను ఇచ్చిందని.. కానీ అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తమ సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల ధర్నాకు పూనుకున్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఈ ధర్నా చేపట్టగా.. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. మంగళవారం సైతం కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%ౌ% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%ౌ% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ౌ% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ౌ% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ౌ% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ముు% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ఠ స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.










ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు పరాభనామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

ఈ ఉగాది గ్రామ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగు లు నింపాలని,మీ అందరి కుటుంబాలలో సుఖ శాంతులు కలగాలని కోరుకుంటూ

మీ
గుత్తా అమిత్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.





ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు





ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శు భాకాంక్షలు




రాష్ట్ర ప్రజలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు పరాభనామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

ఈ ఉగాది గ్రామ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగు లు నింపాలని,మీ అందరి కుటుంబాలలో సుఖ శాంతులు కలగాలని కోరుకుంటూ  కొండ రాజకీయ వారసురాలు




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

**ప్రఖ్యాత  పుణ్యక్షేత్రం భద్రాచలంలో శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. ఈ నెల 27న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనుంది.!!**




ఈ వేడుకల్లో పాల్గొనవలసిందిగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు
శ్రీమతి కొండా సురేఖ గారితో కలిసి దేవాదాయ శాఖప్రతినిధులు ఆలయ అర్చకులు గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి
శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు
శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారితో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..!!

# తీపి చేదు సమ్మేళనమే.. ఉగాది

## నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు

## నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు?

అన్వేషనేత్రం ప్రతినిధి

పరాభవ నామ సంవత్సర పండుగ సందర్భంగా గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉగాది పండుగ పచ్చడి వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని ఆయన












ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొన్నదని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, వ్యవస్థ పరిపుష్టమైందని ఆయన అన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పరాభవ నామ సంవత్సరం లో తెలంగాణతో పాటు భారతదేశం మరింత గొప్పగా అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. దినదినాభివృద్ధి సాధిస్తూ, దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత పరాభవ సంవత్సరం లో మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు.





# నేరవేరిన సొంతింటి కల... పేద కుటుంబాల్లో పండుగ సంబరాలు...

















**నకిరేకల్ నియోజకవర్గం :-**

ఏళ్ల తరబడి ఎదురుచూసిన పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజలల్లో ఆనందపు వెలుగులు నింపుతోంది. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం, గుండ్రాంపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు.. పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం సామాజిక సమానత్వానికి, అభివృద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సొంతింటి కళ నెరవేరుతున్న లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ గృహప్రవేశాలు పేద ప్రజల్లో నూతన ఆశలు నింపగా, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# గాంధీ భవన్‌లో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమం







అన్వేషనేత్రం ప్రతినిధి

శ్రీ పరభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ శ్రీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వివేక్ గారితో కలిసి హాజరై, నూతన సంవత్సర ఆరంభాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో స్వాగతించారు. పంచాంగ శ్రవణం సందర్భంగా పండితులు కొత్త సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను వివరించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, శాంతి–సమృద్ధి కోసం ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, కొత్త సంవత్సరం రాష్ట్ర ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పంటలతో అభివృద్ధి చెందాలని, యువతకు మంచి అవకాశాలు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.

# పరభవ నామ సంవత్సర శుభాకాంక్షలు




అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ముఖ్యంగా మహిళా నాయకులకు శ్రీ పరభవ నామ సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ -- కొత్త సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నింపాలని, ప్రతి ఇంటా ఐశ్వర్యం, ఆరోగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. రైతులు పంటలతో అభివృద్ధి చెందాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదాలతో మరింత సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరుతూ, ప్రతి ఒక్కరికీ శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అదేవిధంగా, పార్టీ శ్రేణులు ప్రజలతో మరింత సాన్నిహిత్యంగా పనిచేస్తూ, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. కొత్త సంవత్సరంలో సమిష్టిగా పని చేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.




శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ఇంటిల్లిపాదికీ సంతోష సౌభాగ్యాలను అందించాలని కోరుకుంటూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు..




శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ఇంటిల్లిపాదికీ సంతోష సౌభాగ్యాలను అందించాలని కోరుకుంటూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు..




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు




ప్రజలందరికీ ఆయురారోగ్యాలూ, సుఖసంతోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిమన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం.. ఉగాది పచ్చడి లాగే మీ జీవితం కూడా షడ్రుచుల సమ్మేళనమే ఈ జీవితం.. ఈ పరాభవ సంవత్సరంలో మీరు అన్ని సందర్భాల్లో కష్టాలన్నీ తొలగి విజయాలను, ఆరోగ్యం ఐశ్వర్యం, సంవృద్ధిగా కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు. మీకు మరియు మీ ఇంటిల్లి పాది అందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శు భాకాంక్షలు..????.

మీ.

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్లులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు




పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌరవ శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారికి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి,

కొడకండ్ల మండల ప్రజలందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ హృదయపూర్వక తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు. ???

ఈ ఉగాది పర్వదినం మీ ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులను నింపాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యం, విజయాలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.


లికొత్త సంవత్సరంలో కొత్త ఆశయాలు, కొత్త విజయాలు సాధిస్తూ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షిస్తూ...

మీ అందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు.లి ??


మీ......

సురేష్ నాయక్ ధరావత్

మండల అధ్యక్షులు కొడకండ్ల




శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ఇంటిల్లిపాదికీ సంతోష సౌభాగ్యాలను అందించాలని కోరుకుంటూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు..



RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట

# ఆర్‌సీబీకి పెద్ద ఉపశమనం

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కు పెద్ద ఉపశమనం లభించింది. బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ స్టేడియంలోని భద్రత, సంసిద్ధత చర్యలను పరిశీలించి క్లీన్ చీట్ ఇచ్చింది. దాంతో కర్ణాటక ప్రభుత్వం మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతిచ్చింది. సోమవారం విధాన సౌధలో హోం మంత్రి జి పరమేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాంతో ఆర్‌సీబీ హోమ్ మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు ఆడనుంది. తన రెండో హోమ్ గ్రౌండ్‌గా రాయ్‌పుర్‌లోని షహీద్ వీర్ నారాయణ సింగ్ స్టేడియాన్ని ఎంచుకున్న ఆర్‌సీబీ.. అక్కడ రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది.ఐపీఎల్‌లో ఒక ప్లే ఆఫ్ మ్యాచ్, ఫైనల్ కూడా బెంగళూరులో నిర్వహించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గతేడాది ఆర్‌సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై సీరియస్ అయిన ప్రభుత్వం.. జస్టిస్ కున్హా సారథ్యంలోని కమిటీతో విచారణ జరిపించింది. ఆ కమిటీ సూచనల మేరకు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భద్రతా చర్యలు చేపట్టింది. తొక్కిసలాట వంటి ఘటనలు పునరావృతం కాకుండా చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా 35 వేల మంది ప్రేక్షకులకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే చివరి నిమిషంలో రద్దీని నివారించడానికి మ్యాచ్‌కు ముందు 3, 4 గంటల ముందే స్టేడియం గేట్లను తెరవనున్నారు. మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో టికెట్ కలిగి ఉన్న ప్రేక్షకులకు మెట్రోలో ఉచిత ప్రయాణ వసతి కల్పించనున్నారు.

# సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్న యశ్ దయాళ్



టీమ్‌ఇండియా క్రికెటర్ యశ్ దయాళ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్, ఇన్?ఫ్లూయెన్సర్ శ్వేతా పుంధీర్ ను అతడు పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. ఉత్తర్ ప్రదేశ్?లోని నోయిడాలో ఫిబ్రవరి 04న వీళ్ల పెళ్లి ఇరు కుటుంబాల సమక్షంలో ఎలాంటి హడావుడి లేకుండా జరిగినట్లు తెలుస్తోంది. గతనెల పెళ్లి జరిగినా ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారని వార్తలు వస్తున్నాయి. అయితే శ్వేత ఇన్?స్టాగ్రామ్?లో రీసెంట్ పోస్టులతో పెళ్లి వార్తలకు బలం చేకురుతోంది. కానీ అధికారికంగా ఈ జంట పెళ్లి గురించి మాత్రం ఎక్కడా చెప్పడం లేదు. నాలుగు వారాల కింద శ్వేత తన ఇన్?స్టాగ్రామ్?లో ఓ పోస్టు షేర్ చేసింది. ఇందులో ఆమె నుదుటన సిందూర్, చేతులకు మెహెందీ, గాజులు వేసుకొని మిర్రర్ సెల్ఫీ తీసుకుంది. ఈ పోస్టుకు యశ్ దయాళ్?ను ట్యాగ్ చేసింది. దీనికి దయాళ్? కూడా హార్ట్ ఇమోజీతో కామెంట్? చేశాడు. ఈ పోస్టు పెద్దగా వైరల్ కాలేదు. కానీ తాజాగా మరో పోస్టు చేసింది. ఈసారి ఇద్దరూ కలిసి ఓ రీల్ చేశారు. దీంతో పెళ్లి కన్ఫర్మ్ అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అలాగే వీళ్లకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కాగా, శ్వేత సోషల్ మీడియా ఇన్?ఫ్లూయెన్సర్. ఆమెకు ఇన్?స్టాగ్రామ్?లో సుమారు 6 లక్షల ఫాలోవర్లు ఉండడం విశేషం. అయితే ఆమె సోషల్ మీడియాలో క్రియేట్ చేసే కంటెంట్ పట్ల కొంత వ్యతిరేకత ఉంది. శ్వేత అడల్ట్? కంటెంట్?ను క్రియేట్ చేస్తుందని, ఆమె కేవలం డబ్బు, ఫేమ్? కోసమే యశ్ దాయాల్?ను పెళ్లి చేసుకుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆమె గతంలో చేసిన పోస్టులు రీ షేర్ చేస్తున్నారు.గతేడాది యశ్ దయాల్ వివాదాల్లో చిక్కుకున్నాడు. ఐదేళ్లు రిలేషన్?షిప్?లో ఉండి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్?ప్రదేశ్? ఘజియాబాద్?కు చెందిన ఓ యువతి సీఎం పోర్టల్?లో ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత నెలలో (జులై)నే అతడిపై మరోసారి తీవ్ర ఆరోపణలు వచ్చాయి. క్రికెట్?లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని రాజస్థాన్?కు చెందిన ఓ యువతి ఆరోపించింది.క్రికెట్ కెరీర్?లో సలహాలు ఇస్తానంటూ సీతాపురలోని ఓ హోటల్?కు తనను పిలిచి లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొంది.ఆ తర్వాత నుంచి బ్లాక్ మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆరోపించింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు బాధితురాలి వయసు 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్?పై రాజస్థాన్? సంగనేర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే ఈ కేసులో ముందస్తు బెయిల్ కావాలంటూ దయాళ్ వేసిన పిటిషన్?ను జైపుర్ పోక్సో కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును రాజస్థాన్ హైకోర్టులో సవాల్ చేయగా ఉపశమనం లభించింది. అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో దయాళ్?కు మద్దతుగా శ్వేత పోస్టులు పెట్టింది.

RNI.No. TELTEL/2010/32434

అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా CINEMA






# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

# టిక్కెట్ రేట్లపై పవన్ కామెంట్స్

## 18శాతం ప్రభుత్వానికే పోతుంది

ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో, పవన్ కళ్యాణ్ టికెట్ రేట్ల పెంపుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'సినిమాని తెలుగు ప్రేక్షకుల నుంచి గానీ, భారతదేశం నుంచి గానీ దూరం చేయలేము. ఎంటర్‌టైన్‌ట్ ఈజ్ ద సోల్ ఆఫ్ దిస్ నేషన్. అది మన సంస్కృతులకు మూలం. అందుకని ఈ సినిమాని మన జీవితాల్లో నుంచి తీసేయలేము. అలాగే, నాకు ఎప్పుడూ ఏ హీరో విజయం మీద ఇన్సెక్యూరిటీ ఉండదు. అందరూ బాగుండాలని కోరుకుంటాను.సినిమా ఈజ్ నాట్ ఏ కంపల్సరీ. ఏమన్నా గన్ పాయింట్‌లో పెట్టి మీరు చూడాలి అనుకోము కదా. మనకు ఛాయిస్ ఉంది, ఈ రోజున అమెజాన్ కావచ్చు, మల్టిపుల్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్స్ ఉన్నాయి. ఫస్ట్ డే వెళ్లి చూడాలనుకోవడంలో, వీళ్లు ఇంత ఖర్చు పెట్టి ఉంటారు కాబట్టి అడుగుతుంటారు. నా సినిమాలకి నేను ఇంకా తక్కువ రేట్లు ఇచ్చుకున్నాను, కానీ మిగతా హీరోల సినిమాలకి నేను ఎక్కువ రేట్లు ఇప్పించాను. టికెట్ రేట్లు పెంచమని నా దగ్గరికి వస్తారు. అసలు నాకు సంబంధం లేదు. నేను ఏదైనా ఉంటే ఒకటే అడుగుతాను.. ఆంధ్రప్రదేశ్‌కి ఏదైనా సినిమాలు వచ్చి మిగతా హీరోలు, నిర్మాతలు వచ్చినప్పుడు నేను ఒకటే అడుగుతాను: 'మీరు ఎవ్వరినీ దేహి అనకండి'. దయచేసి మీరు దేహి అనద్దు. మీరు ఎంత కష్టపడి తీస్తారో నాకు తెలుసు. పైగా మీరు పెంచిన ప్రతి రూపాయిలో 18శాతం జీఎస్టీకి వెళ్తది. వదిలేస్తే ఎవరో బ్లాక్‌లో టికెట్లు అమ్ముకొని మళ్ళీ అది క్యాష్‌గా వెళ్ళిపోద్ది. అది గవర్నమెంట్‌కి రెవెన్యూ కాదు, ఎవరికీ కాదు. దీన్ని బేస్ చేసుకొని.. నేను ఆంధ్రప్రదేశ్‌కి, ప్రత్యేకించి అది ఎన్డీఏ ప్రభుత్వం కాబట్టి నేను మనస్ఫూర్తిగా, ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ హీరో.. అది 'పుష్ప' కావచ్చు, లేదంటే మన జూనియర్ ఎన్టీఆర్ గారు కావచ్చు, మహేష్ గారిది కావచ్చు (మహేష్ గారి సినిమా రిలీజ్ అయిందో లేదో తెలియదు కానీ నాకు ఈ మధ్య కాలంలో), ఏ సినిమా వచ్చినా గానీ, ఇంక్లూడింగ్ 'కల్కి' ప్రభాస్ గారు కావచ్చు, ఇంక్లూడింగ్ మన 'కాంతార' కూడా. కర్ణాటకలో తెలుగు సినిమా పోస్టర్లు కూడా పడకూడదు అని అన్నా గానీ, నేను 'కాంతార'కి ఆ వివక్ష చూపించలేదు. అసలు మనది భారతదేశపు సినిమా, ఇది ఎక్కడైనా ఆడాలి. ఇది మన ఒక్కరిది కాదు, మనందరం బాగుండాలని నేను కోరుకుంటాను' అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434